

మనం
కడప | అన్నమయ్య

## సిద్దవటం ఆయుర్వేద ఆసుపత్రి స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపిక

### సిద్దవటం ఆయుర్వేద వైద్యాధికారి ప్రసన్న కుమార్



సిద్దవటం అక్టోబర్ 2 మనం న్యూస్ :సిద్దవటం ఆయుర్వేద ఆసుపత్రి జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆసుపత్రి, స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపికైనట్లు సిద్దవటం ఆయుర్వేద వైద్యాధికారి ప్రసన్న కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ శుక్రవారం కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా డాక్టర్ ప్రసన్న కుమార్ అవార్డును అందుకున్నామన్నరు. రాష్ట్ర ప్రభుత్వం సిద్దవటం ఆయుర్వేద ఆసుపత్రిలోని పరిశుభ్రతను పరిశీలించి జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆసుపత్రి, స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. ఆసుపత్రికి అవార్డు రావడం సంతోషకరమని ఆయన తెలిపారు.

# సీమను 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దుతాం

**మదనపల్లెలో రూ.లక్ష కోట్లతో ఉద్యాన ప్రాజెక్టు, 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'కు శంకుస్థాపన**

**కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రిలయన్స్ ఈడీ అనంత్ అంబానీ సమక్షంలో చారిత్రక ఘట్టం**

**పొలం నుంచి గ్లోబల్ మార్కెట్ వరకు పటిష్ట వ్యవస్థ.. 10 జిల్లాల్లో 201 క్లస్టర్లు**



మనం ప్రతినిధి మదనపల్లె:
కరవుసీమ రాయలసీమ రూపురేఖలను సమూలంగా మార్చి, అంతర్జాతీయ ఫలభాండాగారంగా (గ్లోబల్ ఫ్రూట్ బౌల్) తీర్చిదిద్దే బృహత్తర యజ్ఞానికి అన్నమయ్య జిల్లా మదనపల్లె వేదికైంది. రూ.లక్ష కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' పనులతో పాటు, రిలయన్స్ సంస్థ సహకారంతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించనున్న 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' (ఐఎస్ఏ)కు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు పండించిన విభిన్న రకాల ఉద్యాన ఉత్పత్తులను పరిశీలించి, వారిని సత్కరించారు. అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రముఖులు ప్రసంగించారు.

**నేను ఏపీ కోడలిని.. రైతుల సంక్షేమమే కేంద్రం లక్ష్యం: కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్**



ఈ నేలపై అపారమైన ప్రేమ: "నేను ఆంధ్రప్రదేశ్‌కు కోడలిని.. ఆడబిడ్డను కాదు. ఈ నేల అన్నా, ఇక్కడి ప్రజలన్నా నాకు ఎనలేని ప్రేమాభిమానాలు ఉన్నాయి. ఎంతటి కష్టమొ చ్చినా, వర్షాలు లేకపోయినా అచంచలమైన సంకల్పంతో సాగు చేసే రాయలసీమ రైతుల పోరాట పటిమ వెలకట్టలేనిది."

ఏపీ బిడ్డగా అంబానీ: "సీమ రైతుల సంకల్పాన్ని చూసే గుజరాత్ నుంచి వచ్చిన అనంత్ అంబానీ తనను ఏపీ బిడ్డగా స్వీకరించాలని కోరారు. సీఎం చంద్రబాబు కూడా ఆయన్ను రాష్ట్ర బిడ్డగా ఆదరించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఐఎస్‌బీ తరహాలోనే ఏర్పాటవుతున్న ఐఎస్ఏ రైతులకు అండగా నిలుస్తుంది."

**రాయలసీమకు నీరిస్తే బంగారం పండిస్తారు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

రూ.లక్ష కోట్ల సమగ్ర ప్రణాళిక: "ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.40 వేల కోట్ల నిధులు సమకూరుస్తుండగా, ప్రైవేటు భాగస్వా మ్యంతో మరో రూ.60 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లా పరిధిలోని 5,860 గ్రామాలను 201 క్లస్టర్లుగా తీర్చిదిద్ది, మరో 6 లక్షల ఎకరాల్లో అదనంగా ఉద్యాన సాగును విస్తరిస్తాం."

**కరువుతో కాదు.. అభివృద్ధితోనే రాయలసీమకు గుర్తింపు: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

పొలం నుంచి ప్రపంచ మార్కెట్ వరకు: "పంటల ఉత్పత్తి, నిల్వ, ప్రాసెసింగ్, రవాణా నుంచి అంతర్జాతీయ మార్కెటింగ్ వరకు పటిష్ట వ్యవస్థను నిర్మిస్తున్నాం. ఆధునిక కోల్డ్ స్టోరేజీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా ఏటా 40-45 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వృథా కాకుండా కాపాడుకోవచ్చు. దీనివల్ల సుమారు 50 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి."



**ఎండ తీవ్రతనూ జయించిన రైతులు:**
"45 డిగ్రీల ఎండలు కాసే అనంతపురంలోనూ రైతులు ఆపిల్ సాగు చేసి అద్భుతాలు సృష్టిస్తు న్నారు. రాయలసీమను గతంలో ఎదుర్కొన్న కరు వులతో కాకుండా.. ఇక్కడి అభివృద్ధి, అవకా శాలు, ప్రపంచ మార్కెట్లకు చేరుతున్న ఉత్పత్తుల సామర్థ్యంతో గుర్తించేలా తీర్చిదిద్దుతాం."

**యువగళం ఆలోచనే నేటి హార్టికల్చర్ హబ్: మంత్రి నారా లోకేశ్**



మిషన్ రాయలసీమ సాకారం: "యువగళం పాదయాత్రలో సీమ రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను కళ్లారా చూశాకే.. 2023 జూన్ 7న కడపలో 'మిషన్ రాయలసీమ'ను ప్రకటించాను. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి నిర్మలమ్మ సహకారంతో ఆ ఆలోచన నేడు సాకారమవుతోంది."

**నన్ను ఆంధ్రా బిడ్డగా భావించండి.. రైతులను సీఈఓలుగా తీర్చిదిద్దుతాం: అనంత్ అంబానీ (రిలయన్స్ ఈడీ)**



ఏపీ బిడ్డగా సేవ చేస్తా: "నన్ను కూడా ఆంధ్రప్రదేశ్ బిడ్డగా భావించండి. ఈ రాష్ట్రానికి నేనేం చేయాలో మీరే మార్గదర్శనం చేయండి. గాంధీజీ 'సర్వోదయ', శాస్త్రి 'జై కిసాన్', వాజ్‌పేయి 'జై విజ్ఞాన్', మోదీ 'జై అనుసంధాన్' నినాదాల స్ఫూర్తితో ఐఎస్ఏ ముందుకు సాగుతుంది."

**సొంత కమతాలకే రైతులు సీఈఓలు:**
"మదనపల్లెలో ఏర్పాటవుతున్న 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' ద్వారా రైతులను వారి సొంత వ్యవసాయ కమతాలకే సీఈఓలుగా తీర్చిదిద్దుతాం. డిజిటల్ అగ్రికల్చర్, ప్రిసిషన్ ఫార్మింగ్, ఏఐ సాంకేతికతలతో వ్యవసాయాన్ని సరికొత్త స్థాయికి తీసుకెళ్లి ఆంధ్రావనిని స్వర్ణభూమిగా మారుస్తాం."



ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లను కలిసి ఘన స్వాగతం పలికిన రాజంపేట ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



మనం ప్రతినిధి మదనపల్లె అక్టోబర్ 2:
అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమ ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లను జగన్ మోహన్ రాజు ఆత్మీయంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్‌తో జగన్ మోహన్ రాజు ప్రత్యేకంగా ముచ్చటించారు. రాజంపేట నియోజకవర్గంలో యువతకు సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనపై ఆయన దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లారు. పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ.. రాయలసీమ రూపురేఖలను మార్చే విధంగా అంతర్జాతీయ స్థాయి విద్యా, ఉద్యానవన ప్రాజెక్టులను మదనపల్లెకు తీసుకువచ్చిన కూటమి ప్రభుత్వ సంకల్పం శ్లాఘనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, మంత్రి లోకేష్ యువ ఆలోచనలు రాష్ట్రాన్ని, ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజంపేట నియోజకవర్గంలో పార్టీని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.







# అక్షర యోధుడు గాంధీజీ..

**ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు**

**జర్నలిస్టుల రక్షణ చట్టం తేవాలి: అన్నమయ్య ప్రెస్ క్లబ్ డిమాండ్**

మనం ప్రతినిధి రాజంపేట అక్టోబర్ 2:
స్వాతంత్ర్య సమరంలో పత్రికా రంగాన్ని శక్తివంతమైన అక్షరాయుధంగా మలిచి దేశానికి దిశానిర్దేశం చేసిన మహోన్నత సంపాదకుడు, జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నమయ్య ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కొనియాడారు. రాజంపేట పట్టణంలో అన్నమయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండూరు రఘురామరాజు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి బాపూజీ ఆశయాలైన సత్యం, అహింసలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ... గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 'నవజీవన్', 'యంగ్ ఇండియా', 'హరిజన్' వంటి పత్రికలను నడిపి నిర్భీతితో కూడిన జర్నలిజానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని గుర్తుచేశారు. సమాజంలోని అన్యాయాలను ప్రశ్నిస్తూ, ప్రజా గొంతుకగా నిలుస్తున్న విలేకరుల భద్రత నేడు ప్రశ్నార్థకంగా మారడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ, క్షేత్రస్థాయిలో ప్రాణాలకు తెగించి బాధ్యత నిర్వర్తిస్తున్న జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇందుకోసం తక్షణమే 'జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్' (జర్నలిస్టుల రక్షణ చట్టం)ను చట్టసభల్లో ఆమోదించి, పకడ్బందీగా అమలు చేయాలని ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అన్నమయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రఘురామరాజుతో పాటు జర్నలిస్టులు గుండ్రాతి విజయ్ కుమార్, నరసింహులు, విక్రమ్, జయరాజు, నాగేంద్ర, అశోక్ బాబు, అనిల్ కుమార్, సురేష్ బాబు, కార్తీక్, వెంకటేశ్వర్లు, హరి, చిన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి ప్రజల అవసరాలకు వరం లాంటిది: ముక్కా వరలక్ష్మి

చిట్వేలీ అక్టోబర్ 2 మనం న్యూస్: మండల పరిధిలోని స్థానిక పాత చిట్వేలీ గ్రామానికి చెందిన సమ్మెట గంగయ్య కి రూ.79,087/- విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ, సంక్షేమాన్ని ప్రతి కుటుంబానికి చేరువ చేయడమే లక్ష్యంగా ముందుకు అవుతున్నామని ఆమె అన్నారు. సీఎం సహాయనిధి ప్రజల అవసరాలకు వరం లాంటిదని రాష్ట్రంలో ఎంతోమందికి సీఎం చంద్రబాబు, కూటమి నాయకత్వంలో సీఎం సహాయ నిధి పేద ప్రజలకు రక్షణగా నిలుస్తుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కంచర్ల సుధీర్ రెడ్డి, పవన్‌రాజు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవతా ఆధ్వర్యంలో మహనీయుల జయంతి



చిట్వేలి అక్టోబర్ 2 మనం న్యూస్: మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, భారత దేశ రెండవ ప్రధానిగా సేవలందించిన లాల్ బహుదూర్ శాస్త్రి, ఇరువురి జయంతిని పురస్కరించుకొని చిట్వేలీ పట్టణంలోని మెయిన్ పాఠశాల నందు శుక్రవారం గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఇరువురు దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. దాత మానవతా గౌరవ డైరెక్టర్ సభ్యులు తురక రంగారెడ్డి ఆర్థిక సహకారంతో పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దొండ్లవాగు శ్రీనివాసులు, కార్యదర్శి రామిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, కన్వీనర్ కే.సాయిరాం, గౌరవ డైరెక్టర్ సభ్యులు తురక రంగారెడ్డి, గౌరవ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు, విశ్రాంత ఉపాధ్యాయులు నరసరామయ్య, పాఠశాల ఉపాధ్యాయులు చలమారెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన రాష్ట్ర చైర్మన్ కేకే చౌదరి



చిట్వేలి అక్టోబర్ 2 మనం న్యూస్: అన్నమయ్య జిల్లా మదనపల్లిలో శుక్రవారం చేపట్టిన గ్లోబల్ హార్టికల్చర్ ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర ఖాది, గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఆయనకు హెలిప్యాడ్ వద్ద కేకే చౌదరి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుతో పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కేకే చౌదరితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కడప నూతన డీఎస్పీగా పి.రామకృష్ణుడు నియామకం



మనం న్యూస్ కడప అక్టోబర్ 2: కడప సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (డీఎస్పీ)గా పి. రామకృష్ణుడు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అవినీతి నిరోధక శాఖ లో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణుడిని, కడపలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎస్డీపీఓ స్థానంలోకి బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆయనను వెంటనే విధుల నుంచి రిలీవ్ చేయాలని విజయవాడ ఏసీబీ డైరెక్టర్ జనరల్‌కు సూచించగా, రామ కృష్ణుడు తక్షణమే కడపలో బాధ్యతలు స్వీకరించి ఆ వివరాలను మంగళగిరి పోలీస్ ప్రధాన కార్యాలయానికి తెలియజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు



ఒంటిమిట్ట అక్టోబర్ 2(మనంన్యూస్): ఒంటిమిట్ట చెరువుకట్టపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి సుబ్బరాజు అమ్మవారిని పలు రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం కుంకుమార్చన, పుష్పాలంకరణ పంచామృత అభిషేకాలు నిర్వహించారు భక్తులు విశేషంగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.మద్యాహ్నం భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు.భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# కొత్త ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌తో కడపలో తన రిటైల్ ఉనికిని విస్తరిస్తున్న ఆంపియర్

కడప, మనం న్యూస్ అక్టోబర్ 2: కడపలో తన రిటైల్ మరియు సర్వీస్ ఉనికిని బలోపేతం చేస్తూ, ఆంపియర్ ఈరోజు ఐటిఐ సర్కిల్ వద్ద పద్మావతి మోటార్స్‌ను ప్రారంభించింది. ఈ కొత్త ఆంపియర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, వినియోగదారులకు ఒకే చోట సమగ్రమైన అమ్మకాలు మరియు సర్వీస్ అనుభవాన్ని అందిస్తుంది. తద్వారా ఈ ప్రాంతంలోని వినియోగదారులకు ఎలక్ట్రిక్ మొబిలిటీని మరింత అందుబాటులోకి, సౌకర్యవంతంగా మారుస్తుంది. ఈ కొత్త ఎక్స్‌పీరియన్స్ సెంటర్, విభిన్న రకాల మొబిలిటీ అవసరాలు మరియు వినియోగదారుల వర్గాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఆంపియర్ ఎలక్ట్రిక్ స్కూటర్ పోర్ట్‌ఫోలియోను ప్రదర్శిస్తుంది. ఈ పోర్ట్‌ఫోలియోకు ప్రధాన ఆకర్షణ ఆంపియర్ నెక్సస్ జుశం. ఇది కొత్త శక్తివంతమైన 5 ఎెఔ మోటార్‌తో పనిచేస్తుంది మరియు భారతదేశంలోని అత్యంత సవాలుతో కూడిన భూభాగాలలో తన పనితీరును ప్రదర్శిస్తూ అనేక జాతీయ మరియు అంతర్జాతీయ రికార్డులను నెలకొల్పింది. కుటుంబాలు మరియు విలువకు ప్రాధాన్యత ఇచ్చే వినియోగదారుల కోసం, మాగ్నస్ జిమాక్స్ రోజువారీ సౌలభ్యం, కనెక్టెడ్ టెక్నాలజీ మరియు అందుబాటు ధరను ఒకచోట చేర్చింది. అదే సమయంలో, మాగ్నస్ నియో ఎర్గోనామిక్స్ మరియు నగరంలో సౌకర్యవంతమైన రోజువారీ రైడింగ్‌పై దృష్టి సారించి రూపొందించబడింది. ఇటీవల విడుదలైన ఆంపియర్ రియో వైబ్, విద్యార్థులు మరియు కళాశాల విద్యార్థులతో సహా యువ రైడర్‌ల కోసం ఈ పోర్ట్‌ఫోలియోను విస్తరించింది. ఆంపియర్ నెక్సస్ జుశం మరియు మాగ్నస్ జిమాక్స్, ఇంటెల్లిప్యాక్ ద్వారా శక్తిని పొందే 30కి పైగా ఇంటెలిజెంట్ ఫీచర్లతో కూడిన వేరియంట్లలో కూడా అందుబాటులో ఉన్నాయి. ఇవి



రైడర్‌లకు కనెక్టెడ్, స్మార్ట్ టెక్నాలజీని అందిస్తాయి. ఈ పోర్ట్‌ఫోలియోకు నెక్స్ట్-జెన్ ఎాఫ్రీ బ్యాటరీ టెక్నాలజీ మరియు 5 సంవత్సరాలు/75,000 కిలోమీటర్ల వరకు ప్రామాణిక బ్యాటరీ వారంటీ మద్దతు ఇస్తుంది. ఇది ఎలక్ట్రిక్ మొబిలిటీని నమ్మదగినదిగా మరియు అందరికీ అందుబాటులో ఉండేలా చేయాలనే ఆంపియర్ యొక్క లక్ష్యాన్ని బలపరుస్తుంది. ఆంపియర్ యొక్క 'బిల్ట్ ఫర్ భారత్' తత్వానికి, భారతదేశంలోని విభిన్న రైడింగ్ పరిస్థితులలో వాస్తవ-ప్రపంచ ఇంజనీరింగ్ మరియు ధృవీకరణ ఆధారం.

నెక్సస్ ప్లాట్‌ఫామ్, కొల్లి హిల్స్‌లోని 70 హెయిర్‌పిన్ మలుపులను అధిగమించి, భారతదేశంలోని అత్యంత ఎత్తైన మోటారు వాహన యోగ్యమైన పర్వత మార్గాలలో ఒకటైన 13,200 అడుగుల ఎత్తులో ఉన్న షిప్కి లా పాస్‌ను చేరుకోవడం ద్వారా తన సత్తాను నిరూపించుకుంది. భారతదేశంలోని విభిన్న రహదారులు, భూభాగం మరియు రవాణా అవసరాలకు అనుగుణంగా ఎలక్ట్రిక్ మొబిలిటీ పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై ఆంపియర్‌కు ఉన్న దృష్టిని ఈ ప్రయాణాలు తెలియజేస్తున్నాయి.

ఆధునిక మరియు ఇంటరాక్టివ్ రిటైల్ గమ్యస్థానంగా రూపొందించబడిన ఈ కొత్త ఆంపియర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, కాబోయే వినియోగదారులకు సౌకర్యవంతమైన వాతావరణంలో పోర్ట్‌ఫోలియోను అన్వేషించడానికి, శిక్షణ పొందిన ఉత్పత్తి నిపుణులతో సంభాషించడానికి, ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రయోజనాలను అర్థం చేసుకోవడానికి మరియు సమాచారంతో కూడిన కొనుగోలు నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ప్రధాన మార్కెట్లలో ఆంపియర్ రిటైల్ మరియు సేవా ఉనికిని విస్తరించడానికి, అలాగే ఉత్పత్తులను మరియు యాజమాన్య మద్దతును వినియోగదారులకు మరింత చేరువ చేయడానికి గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ చేస్తున్న నిరంతర ప్రయత్నంలో భాగంగా ఈ కొత్త డీలర్‌షిప్ ప్రారంభించబడింది. కడపలో ఈ తాజా చేరిక, స్థానిక వినియోగదారులతో సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి మరియు ఎలక్ట్రిక్ మొబిలిటీకి ప్రాప్యతను మెరుగుపరచడానికి మరో ముందడుగును సూచిస్తుంది.

# గ్రామాలలో మత విద్వేషాలు రెచ్చ గొట్టొద్దు

### టీడీపీ రాష్ట్ర మైనారిటి నాయకుడు షేక్ షామీర్ బాషా

పెనగలూరు(అక్టోబర్ 02),మనంన్యూస్: గ్రామాలలో మత విద్వేషాలు రెచ్చ గొట్ట వద్దని టీడీపీ రాష్ట్ర మైనారటి నాయకుడు షేక్ షామీర్ బాషా తెలిపారు. శుక్రవారం పెనగలూరు మండల కేంద్రంలోని మసీదు వద్ద ఆయన మైనారటి సభ్యులతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న మసీదు ను రిజిస్ట్రేషన్ చేపించాలని లేకుంటే మసీదు ను పగుల గొడతారు అని తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడం దారుణమని ఆయన పేర్కొన్నారు. మసీదు, మసీదు ఉండే స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేపించుకుంటే ఇబ్బందులు ఉండవని, మసీదులు పగుల గోడతారని




తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి కొంత మంది తీసుకు వెళు_న్నారని చెప్పారు. మసీదు రిజిస్ట్రేషన్ పేరు తో మైనారటి సోదరుల నుంచి డబ్బులు వసూలు చేయాలని ఏ ప్రభుత్వం గాని, ఏ చట్టం చెబుతోందో చెప్పాలని డిమాండ్ చేసారు. మైనారిటీ సోదరుల్లో గొడవలు సృష్టించాలని కొంత మంది ఉద్దేశ్య పూర్వకంగా ఇలా చేస్తున్నారని ఆయన చెప్పారు. జరుగుతున్న పరిస్థితులపై పోలీసులు, అధికారుల దృష్టికి తీసుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు.

**మసీదు స్థలంలో రూములు బయట వారికి ఎలా ఇస్తారు**

పెనగలూరు మండల కేంద్రం లోని మసీదు నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో గత కొన్నేళ్లు గా రూములు బయట వ్యక్తులు కట్టుకునేందుకు ఎలా కమిటి సభ్యులు అనుమతి ఇస్తారని ప్రశ్నించారు. జరిగిన తప్పును సరి చేసి గ్రామంలో ఉండే ముస్లిం సోదరులకు రూములు కేటాయించి జీవనోపాధి కల్పించాలని ప్రస్తుత కమిటీ వారిని కోరారు.

# తాళ్లపాక జిల్లా పరిషత్ హైస్కూల్ స్కూల్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన రేనాటి నాగేంద్ర రాజుకు ఘన సన్మానం

### జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు

రాజంపేట అక్టోబర్ 2 మనంన్యూస్ : రాజంపేట రూరల్ మండలం తాళ్లపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన రేనాటి నాగేంద్ర రాజును లిజనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాల కల్పన, విద్యా ప్రమాణాల పెంపులో స్కూల్ కమిటీ చైర్మన్‌గా రేనాటి నాగేంద్ర రాజు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండెం అబూబకర్,ఆత్మకూరు రామ గోవిందరాజు, గూడూరు శ్రీనివాసరాజు, బాలరాజు సుమన్ రాజు, రేనాటి రాకేష్




రాజు మరియు బాలరాజు సుదర్శన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి: డాక్టర్ నవీన్ కుమార్



రాజంపేట అక్టోబర్ 2(మనం న్యూస్) : రాయలసీమ అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేక దృష్టితో ముందుకు సాగుతున్నట్లు రాజంపేట సీనియర్ తెలుగుదేశం నాయకులు డాక్టర్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లిలో జరిగిన చంద్రబాబు సభకు హాజరైన సందర్భంగా డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడమే విజన్ గా ఉంచుకున్న విజనరీ నాయకుడు మన సీఎం అన్నారు. వెనుకబడిన రాయలసీమను సస్యశ్యామలం చేయడమే కాకుండా, ఇక్కడి నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మదనపల్లి సభలో చంద్రబాబు ప్రసంగం ఆద్యంతము అభివృద్ధి, సంక్షేమంపై ఆయనకున్న విజనరీని తెలియజేసిందన్నారు. మరోపక్క మంత్రి నారా లోకేష్ రాష్ట్ర ప్రజల కోసం, ముఖ్యంగా యువతను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు, ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు, నిరుద్యోగ సమస్యలు రాళ్లతో లేదా పారిశ్రామిక అభివృద్ధి సాధించేందుకు నిరంతరము




శ్రమిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇలాంటి నేతలు రాష్ట్రానికి లభించడం, వీధి మార్గదర్శకత్వంతో నాలాంటి వారు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావడానికి ప్రధాన కారణమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము అధికారంలో ఉంటే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ గా రూపుదిద్దుకోవడం తధ్యమని డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు.







# ప్రయోగశాల రోగ నిర్ధారణ ఇక సులువు

### వివిధ రకాల వ్యాధులకు నిర్ధారణ పరీక్షలు

ముద్దనూరు, అక్టోబర్,2,మనం న్యూస్ :
ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న ప్రయోగశాల సేవలను మండల ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. సాధారణ ఆరోగ్య పరీక్షల నుంచి వివిధ వ్యాధుల నిర్ధారణకు అవసరమైన పలు రకాల పరీక్షలను పీహెచ్‌సీ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రయోగశాలలో సేవలు అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారులను సంప్రదించి వ్యాధి నిర్ధారణ అనంతరం మెరుగైన వైద్యం సేవలు పొందవచ్చునన్నారు . ప్రయోగశాలలో సుమారు 60 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.
జ్వరం, రక్తహీనత, మధుమేహం, మూత్ర సంబంధిత సమస్యలు తదితర అనారోగ్య లక్షణాలతో వచ్చే రోగులకు వైద్యుల సూచన మేరకు అవసరమైన రక్తం, మూత్రం తదితర పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణను ముందుగా గుర్తించవచ్చునన్నారు.
వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సరైన చికిత్స అందించేందుకు ప్రయోగశాల పరీక్షలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ముఖ్యంగా గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా అవసరమైన పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రైవేట్ వైద్యశాలలకు దీటుగా మన వైద్యశాలలో షుగర్, గుండెకు సంబంధించి లిఫిట్ ప్రొఫైల్, కిడ్నీలకు, లివర్, క్షయ, టీబి, మలేరియా టైఫాయిడ్, రక్త శాతము,బ్లడ్ గ్రూప్, మూత్ర పరీక్షలు వంటి పరీక్షలు నిర్వహిస్తూ వెన్నువెంటనే ఫలితాలను అందించి పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందిస్తామన్నారు.
చిన్నపిల్లలలో విషపూరిత జ్వరాలు ప్రబలినప్పుడు రక్త కణాలు తగ్గి , కర్నూల్, హైదరాబాద్ లాంటి ప్రాంతాలలో వైద్య సేవలు పొందుతుంటాం. పిల్లలలో జ్వరం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఇక్కడి వైద్యులను సంప్రదిస్తే అవసరం మేరకు రక్త కణాల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోపరుచుకోవాలని కోరారు. ఎవరు ఆరోగ్యం పై నిర్లక్ష్యం చేయకుండా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి సలహాలతో రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం చాలా ఉపయోగకరమన్నారు.

**ప్రాథమిక కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ కరిష్మాతో ముఖాముఖి**

ప్రయోగశాలలో ఎన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయి...?
ప్రయోగశాలలో 60 రకాల వ్యాధులకు నిర్ధారణ పరీక్షలు నిర్వ హిస్తామని, ప్రస్తుతానికి 50 రకాల



వ్యాధులకు నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు.
–ప్రతిరోజు ఎంతమందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు?
పేషంట్ల స్థితిగతులను బట్టి వారికి అవసరమైన నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తాము.
–బిపి,షుగర్ పేషెంట్లు నిర్ధారణ పరీక్షలకు ముందుగా మీ అనుమతి తీసుకోవాలా?
బీపీ షుగర్ పేషెంట్లు వైద్యులను సంప్రదించిన అనంతరం నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలన్నారు...
ప్రయోగశాల టెక్నీషియన్ జాసన్ తో ముఖాముఖి....
– ప్రయోగశాలలో రోగనిర్ధారణ పరీక్షల ఫలితాలను వెంటనే ఇస్తారా సమయం పడుతుందా?
వ్యాధుల రకాలను బట్టి కొంత సమయం పడుతుంది...
– ప్రయోగశాలలో వ్యాధి నిర్ధారణకు కావలసిన రసాయనాలు అందుబాటులో ఉన్నాయా?
ప్రయోగశాలలో వ్యాధుల నిర్ధారణకు నిర్వహించే రసాయనాలు క్రమ తప్పకుండా అందుబాటులో ఏర్పాటు చేసుకుంటాం..

# మదనపల్లి పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కలిసిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల







రాజంపేట అక్టోబర్ 2 మనం న్యూస్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కూటమి సభ్యులతో కలిసి కృషి చేయాలని సూచన శుక్రవారం అన్నమయ్య జిల్లా మదనపల్లిలో "గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌డ "ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్(ఐఎస్ఏ)" కు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని మర్యాదపూర్వ కంగా కలిసిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు ఈ సందర్భంగా చంద్రబాబు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కూటమి సభ్యులతో కలిసి కృషి చేయాలని సూచించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారామన్, ప్రముఖ పారిశ్రామికవేత్త అనంత అంబానీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.యన్ మాధవ్ , పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు ఇంకా పెద్ద ఎత్తున కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాల స్ఫూర్తితో ప్రజలకు అంకితభావంతో సేవలందించాలి

**జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు**

**కలెక్టరేట్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు**

నెల్లూరు (మనం న్యూస్):మహాత్మా గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ ఉద్యోగులు నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్లు మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్ఓ విజయ్ కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వేణుగోపాల్ తది తరులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, సత్యం, అహింస, శాంతి, సేవ వంటి గాంధీజీ ఆదర్శాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో పయనిస్తూ విధుల నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తనకు ప్రాధా న్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తూ, ప్రభుత్వ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరికీ సమర్థవంతంగా అందించేందుకు ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## ఘనంగా టిడిపి నేత ఎద్దుల సుబ్బరాయుడు జన్మదిన వేడుకలు

నందలూరు అక్టోబర్ 2(మనం న్యూస్) టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ జరిగినది, స్నేహితులు తెలుగుదేశం పార్టీ అభిమానులు, శాలువాలు పూలదండలు, పూల బొకేలు, మండలంలోని వివిధ రకాల నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు జనంశెట్టి సుబ్బయ్య, గంట వాసుదేవ, చక్రాల రామసుబ్బన్న, పల్లెసుబ్రహ్మణ్యం, ఎద్దుల విజయ సాగర్, విజయ కృష్ణ, చక్రాల సాయినాథ్, సుబ్బ రామయ్య, గొబ్బిళ్ళ సుబ్బారాయుడు,తాటి సుబ్బ రాయుడు, ఉప్పు శెట్టి సుధీర్, ఉప్పు శెట్టి రెడ్డయ్య, మోటపోతుల రాము, సుబ్బన్న, సుబ్బ రామయ్య పెంచలయ్య, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి జన్మదిన వేడుకలు



సిద్ధవటం అక్టోబర్ 2 మనం న్యూస్: మండలంలోని భాకరాపేటలో శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్, వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు భగవంతుడు తనకు అవకాశం ఇచ్చాడని తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఆమె పుట్టిన రోజు వేడుకలను సిద్ధవటం మండల పత్రికా విలేఖరుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆమె విలేఖరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆమె కేక్ ను కట్ చేయగా విలేఖరులు ఆమెను శాలువాతో సన్మానించి మెమెంటో ప్రధానం చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఆదుకోవాలని, జర్నలిస్టు లకు ఇంటి స్థలాలు, పక్కా గృహాలు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కడపలో రూ. 4.16 కోట్లతో హోమియోపతి మెడికల్ కాలేజ్ ఆధునీకరణ

**ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి శంకుస్థాపన**



మనం న్యూస్ కడప అక్టోబర్ 2: కడప నగరంలోని పాత రిమ్స్ ప్రాంగణంలో ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కాలేజ్ నూతన భవన నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఆయుష్ మిషన్ సహకారంతో, వైద్యారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మొత్తం రూ. 416.95 లక్షల వ్యయంతో ఈ ఆధునికీకరణ పనులను చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టీడీపీ జోనల్ కో–ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన బోధన, ప్రజలకు మెరుగైన ఆయుష్ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ నూతన బ్లాక్‌ను నిర్మిస్తున్నట్లు నేతలు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ సేవకు నిదర్శనం లాల్ బహదూర్ శాస్త్రి జీవితం: యల్లటూరు

**యల్లటూరు భవన్‌లో ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు**




రాజంపేట మనం న్యూస్ అక్టోబర్ 2: మాజీ ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు శుక్రవారం రాజంపేట పట్టణంలోని యల్లటూరు భవన్ (జనసేన పార్టీ కార్యాలయం)లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశ సేవ, నిబద్ధత, నిరాడంబరతకు ప్రతీకగా నిలిచిన లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను స్మరించుకున్నారు. దేశ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పీవీఆర్ కుమార్, సుధాకర్, మాడపూరి శ్రీరాములు, నరసింహరాజు, జెట్టి శంకరయ్య, శ్రీనివాస్ రాజు, యాదాల శంకర్, సుధాకర్‌వర్మ, రామచంద్రయ్య, నారాయణ, చిట్టి భాస్కర్, శివయ్య, శివశంకర్ రాజు, గోపిరాజు, రుద్రసాయిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉరుసు మహోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు

సిద్ధవటం, అక్టోబర్ 2 మనం న్యూస్ : మండల కేంద్రమైన సిద్ధవటం లోని జెండా మాను వీధిలో వెలిసిన, గోసే ఫాక్ దర్గా నందు ఉరుసు మహోత్సవానికి ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా ముస్లిం సోదరులు శుక్రవారం మాట్లాడుతూ జెండా మాను వీధిలో వెలసిన గోసే పాక్ దర్గా నందు శనివారం రాత్రికి గందోత్సవం, ఆదివారం రాత్రికి ఉరుసు మహోత్సవం వైభవంగా జరుగుతుందని వచ్చిన హిందూ ముస్లిం సోదరులకు అన్న ప్రసాదాలకు ఏర్పాటు చేస్తామన్నారు ప్రతి ఒక్కరూ ఉరుసు మహోత్సవంలో పాల్గొని అల్లా అనుగ్రహం పొందాలని ముస్లిం సోదరులు తెలిపారు.

